# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 24 నవంబర్ 2023 | పేజీలు:10




## పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల, నవంబర్ 23(మనం న్యూస్):** నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామంలో శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ( ఇండియన్ ఆయిల్ ) ను గురువారం ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచకొండ కృష్ణయ్య ,రత్నం నర్సింహా , మాదగోని శివ శంకర్ ,యండి వాజీద్ ,రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణలో బీఆర్ఎస్ దే మళ్ళీ అధికారం





- ధరణి, 24గంటల కరెంటు, రైతుబంధు వద్దన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- హుజూర్‌నగర్‌లో సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

**హుజూర్‌నగర్,నవంబర్23,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని 4సంవత్సరాల కాలంలోనే ఘననీయంగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. స్థానిక అడ్డరోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, బీసీ, మైనార్టీ, దళిత బంధు వంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలందిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని, రైతుబంధు దండగని, వ్యవసాయానికి 3గంటల విద్యుత్ చాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని 24గంటల విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ కావాలో ఉచితంగా రైతులకు 24గంటల విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలే తెల్చాలన్నారు. కాంగ్రెస్ వస్తే సంక్షేమ పథకాలన్ని బంధ్ అవుతాయని వారిని నమ్మి మోసపోవద్దన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేయలేని అభివృద్ధి **మిగతా 2లో...**

# మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి



**సూర్యాపేట టౌన్ నవంబర్ 23 మనం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని, మీ ఇంటి బిడ్డగా మంత్రి జగదీష్‌రెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని ఆయన సతీమణి సునీత అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని 35వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత పాలకుల హయంలో అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట కనివిని ఎరుగని రీతిలో మంత్రి చేసిన అభివృద్ధి కళ్లముందు కనబడుతుందని తెలిపారు. గతంలో ఓటు వేసిన నాయకులు ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి కూమారుడు**



ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిటిసి రాంరెడ్డి కూమారుడు చిలుముల గోపాల్‌రెడ్డి, కడారి చంద్రారెడ్డి, బీరెల్లి సుధాకర్‌రెడ్డి, పన్నాల మల్లారెడ్డి, సత్యనారాయణ, కరుణాకర్ లతో పాటు మరో మరికొంతమందిని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు ఎన్నికల సామాగ్రిని చెక్ చేసుకోవాలి

- నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్



**నల్గొండ నవంబర్ 23 (మనం ప్రతినిధి)** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు ఈవీఎంలు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని అధికారులు చెక్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల లో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది వచ్చారా లేదా అని సెక్టార్ అధికారులు హాజరు తీసుకోవాలన్నారు. అనంతరం సంబంధిత సిబ్బందిచే కంట్రోల్ యూనిట్, పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ కేటాయించిన పోలింగ్ స్టేషన్‌కి సంబంధించిన దా కాదా అని నిర్ధారించుకోవాలన్నారు. వాటి యూనిక్ ఐడి నెంబర్లను చెక్ చేసుకోవాలన్నారు. ఇంజనీర్ల సూచన మేరకు కమిషనింగ్ సరిగా ఉందా లేదా నిర్ధారించుకోవాలన్నారు. కమిషనింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి వేసిన సీల్ లను పరిశీలించుకోవాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లలో తంబు వీల్ నెంబర్, బ్యాలెట్ పేపరు సక్రమంగా ఉందా లేదో సరి చేసుకోవాలన్నారు. కేవలం కంట్రోల్ యూనిట్ ను స్విచ్ ఆన్ చేసి యూనిక్ ఐడి నెంబర్, అభ్యర్థుల సంఖ్య, కంట్రోల్ యూనిట్ బ్యాటరీ పర్సంటేజీ చెక్ చేసి మళ్లా స్విచ్ ఆఫ్ చేసి మరల క్యారింగ్ కేసులో పెట్టాలన్నారు. వివి ప్యాట్ పేపర్ రోల్ లాక్ (ట్రాన్స్పోర్ట్ మోడ్) లో ఉండేలా నిర్ధారించుకోవాలని తెలిపారు. పేపర్ సీల్స్, స్పెషల్ ట్యాగ్స్, పింక్ పేపర్ సీల్స్, అడ్రస్ ట్యాగ్స్ తగినన్ని ఇచ్చారా లేదా అని సెక్టార్ అధికారి అడిగి తెలుసుకోవాలన్నారు. ఇండేలిబుల్ ఇంక్ బాటిల్ ఉన్నదా లేదా అని చూసుకోవాలన్నారు. రబ్బర్ స్టాంప్స్, స్టాట్యూటరీ ఫామ్స్, మెటల్ సీల్, లక్క, క్యాండిల్స్, మొదలగు అన్ని వస్తువులను చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మీకు కేటాయించిన రూట్ల వారిగా ఎలక్షన్ మెటీరియల్ **మిగతా 2లో...**

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

**భువనగిరి, నవంబర్ 23 (మనం న్యూస్):** అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బి.ఆర్. బాలకృష్ణన్ సూచించారు. గురువారం నాడు ఆయన ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ కుమార్‌తో కలిసి కలెక్టరేటు కార్యాలయంలో ఇన్ కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, ఎల్.డి.ఎం, వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానిత బ్యాంక్ లావాదేవీలు, లక్ష దాటిన ట్రాన్సాక్షన్స్ పట్ల పరిశీలించాలని, బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేట్ జీఎస్టి, సెంట్రల్ జి.ఎస్.టి. అధికారులు గోదాములను తనిఖీ చేయాలని, ప్రలోభపరిచే ఎలాంటి వస్తువులనైనా, బహుమతుల పట్ల క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలని, వారం రోజుల లోపే పోలింగ్ ఉన్నందున అన్ని రకాల టీములు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా పెంచాలని తెలిపారు. అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్ రెండు రోజులు



క్షేత్రస్థాయిలో టీముల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని, ఎన్నికల అక్రమాల పట్ల ప్రజలు స్పందించి సి-విజిల్ ద్వారా తమ ఫిర్యాదులను చేసేలా అవగాహన కలిగించాలని, సి- విజిల్ యాప్ డౌన్ లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యయ పరిశీలన చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలు, 183 లోకేషన్లు, 28 సెక్టార్ రూట్ల ఏర్పాటు చేయడం జరిగిందని, 2,16,941 ఓటర్లు తమ ఓటు హక్కును **మిగతా 2లో...**

c m y k

## తెలంగాణలో బీఆర్ఎస్ దే మళ్ళీ అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఎనులను మీ ఎమ్మెల్యే సైదిరెడ్డి 4సంవత్సరాల పాలన కాలంలో రూ.4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. 1.750కోట్ల రూపాయలతో ముక్త్యాల బ్రాంచ్, నాగార్జున సాగర్ కాలువల ఆధునీకరణ పనులు, ఎత్తిపోతల నిర్మాణాలు, చెక్‌డాం నిర్మాణపనులు చేపట్టి సాగునీరు అందని పంట పొలాలకు నీరు అందించారన్నారు. గిరిజనులకు గిరిజన భవన్, మఠంపల్లి రైల్వేస్టేషన్‌కు సంత్‌సేవాలాల్ నామకరణం, తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తింపు, గిరిజన పోడు రైతులకు పట్టాలందించామన్నారు. స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు ఎన్నికల సామాగ్రిని చెక్ చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొని వెళ్లాలన్నారు. ఎన్నికల సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన వాహనంలోనే పోలీసు బందోబస్తుతో పోలింగ్ స్టేషన్ కు చేరుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సొంత వాహనాలను ఉపయోగించరాదన్నారు. సెక్టార్ ఆఫీసర్ వద్ద విధిగా ప్రిసైడింగ్ ఆఫీసర్ల సెల్ నెంబర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు పోలింగ్ కేంద్రంలోని రాత్రి బస చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులను ఎవ్వరికీ ఎలాంటి అనుమతులు గానీ, పరిమిషన్లు గానీ ఇవ్వడం చేయరాదన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినచో పూర్తి బాధ్యత సెక్టార్ ఆఫీసర్ లదే అని ఆయన హెచ్చరించారు. సెక్టార్ అధికారులు, పీవోలు, ఎన్నికల సిబ్బంది ఎక్కడ పొరపాట్లు చేయరాదని ఆయన తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకు ముందు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటుచేసే కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ కాస్టింగ్ ను మానిటరింగ్ చేయడానికి టీములకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెబ్ కాస్టింగ్ను మానిటరింగ్ చేయడానికి 141 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో భాగంగా షాడో, సమస్యత్మక ప్రాంతాలలో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఈ మానిటరింగ్ టీం పర్యవేక్షిస్తుందన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కంపార్ట్మెంట్ పోలింగ్ సిబ్బంది ఏజెంట్ల సీటింగ్ ఏ విధంగా ఏర్పాటు చేసుకున్నారు గమనించాలన్నారు. అనంతరము ఓటింగ్లో పాల్గొనడానికి వచ్చే ఓటర్లు క్యూలో వస్తున్నారా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా వీక్షించాలన్నారు. పోలింగ్ స్టేషన్ బయట విధిగా పోలీస్ బందోబస్తు ఉన్నదా అని నిర్ధారించుకోవాలని అన్నారు. మాక్ పోల్ నిర్వహించారా, మాకు పోల్ నిర్వహించినట్లయితే అందుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీల వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎవరు సెల్ఫోన్లు వాడకుండా నిషేధాజ్ఞలు పాటిస్తున్నారా లేదా గమనించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ సమీపంలో గాని పోలింగ్ స్టేషన్లో గాని స్మోకింగ్ చేయరాదన్నారు. అదేవిధంగా పోలింగ్ సరళి ప్రకారము ప్రతి రెండు గంటలకు ఒకసారి సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ ఆఫీసర్లను సంప్రదించి పోల్ పర్సంటేజీని సేకరించాలన్నారు. వివరాలను వెంటవెంటనే ఆర్వోకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఐదు గంటల తర్వాత జరిగే పోలింగ్ ను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని వెబ్ కాస్టింగ్ పర్యవేక్షకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్ పాటిల్, చెన్నయ్య, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్‌కు సెలవు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 23 మనం న్యూస్:** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు అధిక మొత్తంలో ధాన్యం వచ్చినందున, ఆ ధాన్య ఎగుమతులు, వర్షము వచ్చే అవకాశం ఉన్నందున మార్కెట్‌కు సెలవు ప్రకటించడం జరుగుతుందని కార్యదర్శి ఫసియోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుండి రైతులు తమ ధాన్యమును తీసుకునిరావాలని కోరారు.

# గడీల పాలనను పారద్రోలుదాం:వట్టె

**సూర్యాపేట నవంబర్ 23 మనం ప్రతినిధి:** రాష్ట్రంలో గడీల పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నియంతృత్వంగా వ్యవహరిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని పారద్రోలే అవకాశం ప్రజలకు వచ్చిందని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వట్టె జానయ్యాయాదవ్ అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండలం నాగులపాడు, దోసపహాడ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బహుజనుల కోసం పోరాటం చేస్తున్న బిఎస్‌పి పార్టీని ఓటు వేసి గెలిపించాలని, అగ్రకులాల పాలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని, బీసి బిడ్డనైన నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ మిద ఉందని పేరొన్నారు. అనంతరం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సూమారు 500 మంది వట్టె ఆధ్వర్యంలో బిఎస్‌పిలో చేరారు. పార్టీ కండువ కప్పిన వారిలో బొబ్బగాని నవీన్, లింగరాజు, వీరస్వామి, వీరయ్య, సీతరాములు, శ్రీను, నాగయ్య, కోటేష్, రాకేష్, రవి,



సైదులు, సుమన్, యాదగిరి, కొండల్ , నాగయ, లింగయ్య, గోపాల్, తదితరులు ఉన్నారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రాంరెడ్డి, వెంకన్న, అంజయ్య, జనార్ధన్, సైదులు, జానయ్యకు మద్దతు పలికారు.

**పాటల సీడీని ఆవిష్కరించిన వట్టె**

సింగర్ సారగండ్ల మంజుల పాడిన పాట సీడీని గురువారం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగర్ మంజుల మాట్లాడుతూ.... వట్టె జానయ్య యాదవ్ అన్నపై జరుగుతున్న అక్రమదాడులను



ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. హత్యరాజకీయాల నేపథ్యంలో పాడిన పాట జానన్నకు అండగా జనం అంతా ఉండగా పాటలు పాడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వట్టె మాట్లాడుతూ..... పాటల ద్వారా సంక్షేమ పథకాల పేరుతో హత్యరాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను తరమికొట్టేందుకు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంరెడ్డి, సర్పంచ్ మల్లయ్య, ఎంపిటిసి మల్లయ్య, సైదులు, ఆశోక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నాయకులను ప్రశ్నించండి




**సూర్యాపేట టౌన్ నవంబర్ 23 మనం న్యూస్:** రాబోయే ఎన్నికలలో భాగంగా తమ పార్టీకి ఓటు వేయండి అంటు ఇంటింటికి ప్రచారానికి వచ్చే నాయకులను సమస్యలపై ప్రశ్నించాలంటు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల మౌళిక సమస్యలు పట్టని రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల వాగ్ధానాలు చేసి ప్రలోభాలకు గురి చేసి ఓట్లు వేయించుకుంటున్నారని, గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ, ప్రభుత్వ విద్య సంస్థలలో ఉన్న సమస్యలు, పెరుగుతున్న నిత్యవసర ధరలు ఇలా చెప్పుకుంటు పోతే అనేక సమస్యలు పేద, మద్యతరగతి ప్రజలను పట్టిపీడిస్తున్నాయని, విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని, నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజద్, కార్తీక్, ఆశోక్, ప్రశాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకోనున్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలు, 223 లొకేషన్స్, 36 సెక్టార్ రూట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని, 2,33,267 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇవిఎం యంత్రాలకు రెండవ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని, ఈనెల 21 నుండి 23 వరకు హెూమ్ ఓటింగ్ కార్యక్రమం నడుస్తున్నదని, ఆ తేదీలలో ఓటు వినియోగించని వారికి తిరిగి ఈనెల 25, 26 తేదీలలో తిరిగి హెూమ్ ఓటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా వచ్చిన 64 ఫిర్యాదులను, 1950 ద్వారా వచ్చిన 142 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు అనుమతుల కోసం వచ్చిన 558 దరఖాస్తులలో 428 దరఖాస్తులకు అనుమతులు మంజూరీ చేసినట్లు తెలిపారు. సీజరు సంబంధించి ఇప్పటి వరకు 3 కోట్ల 39 లక్షల 11 వేల 330 రూపాలను, 5 కిలోల బంగారం, 7 కిలోల వెండిని సీజ్ చేసినట్లు, లక్షా 38 వేల 902 లీటర్ల అక్రమ రవాణా మద్యాన్ని సీజ్ చేసిటునట్లు తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర పోలీసు శాఖ ద్వారా తీసుకున్న బందోబస్తు ఏర్పాట్లు, యాక్షన్ ప్లాన్ ను వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, ఎం.సి.సి. నోడల్ అధికారి సునంద, ఇన్కమ్ టాక్స్ నోడల్ అధికారి మానస్ తెహరీ, జీ.ఎస్.టి. అసిస్టెంట్ కమీషనర్ అభిలాష బిస్త్, స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ పద్మ, లీడ్ జిల్లా మేనేజరు రామకృష్ణ, సోషల్ మీడియా నోడల్ అధికారి సాహితి, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ వెంకట రెడ్డి, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం

– బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు

– ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**గరిడేపల్లి, నవంబర్23,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికాంంలోకి వస్తుందని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కట్టవారి గూడెం, మంగాపురం, రాయినిగూడెం, కాల్వపల్లి, కీతవారిగూడెం, తాళ్లమల్కాపురం, రేగులగడ్డతండా, అప్పన్నపేట, గరిడేపల్లి, పొనుగోడు, గడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపర్యటించారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికి మహిళలు మంగళహారతులతో దీవించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన 6గ్యారంటీ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కబ్జాలు, అక్రమాలు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. బూత్‌ల వారిగా బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజిగౌడ్, ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన ఏఐఎఫ్బి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అంజి యాదవ్

**కోదాడ,నవంబర్ 23(మనం న్యూస్):** ఎన్నికల ప్రచార దగ్గర పడుతున్న సమయంలో జోరు పెంచిన ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అంజి యాదవ్.గురువారం కోదాడ పట్టణంలోని శ్రీనివాస థియేటర్ చౌరస్తా నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ సందర్భంగా డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ ఈనెల 30న జరగబోయే ఎన్నికలు తెలంగాణ ఉద్యమకారుడకు, ధన అహంకారంతో చెలరేగిపోతున్న వారి మధ్య యుద్ధం జరిగిద్దని అని అన్నారు.డబ్బుంటే ఏదైనా చేయొచ్చు అనే అహంకారంతో ఉన్న అధికార,ప్రతిపక్ష



పార్టీలను తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.ప్రజలు కోదాడ నియోజకవర్గంలో కొత్త రాజకీయాన్ని కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సింహం గుర్తు పై ఓటు వేసి నన్ను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్బి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

- ఆశీర్వధించి గెలిపించండి
- కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్యయాదవ్



**కోదాడ,నవంబర్23,మనంన్యూస్:** కాళేశ్వరం, ఎస్సారెస్పీ నీళ్లను మోతే, మునగాల, నడిగూడెం మండలాలకు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది, 2850 డబుల్‌బెడ్ రూం ఇళ్ళను నియోజకవర్గ వ్యాప్తంగా ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిధి అని కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ... గత 55సంవత్సరాలుగా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పరిపాలించాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో గత 10సంవత్సరాల నుండి జరిగిన అభివృద్ధి అంతకుముందు 55సంవత్సరాలు ఎందుకు జరగలేదన్నారు. ఈ ప్రభుత్వాలు ప్రజలను కేవలం జండాలు మోసే కూలీలగానే చూశాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదప్రజలకు రైతులకు ఉపయోగపడు పథకాలు ఎన్నో వచ్చాయని తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పథకాలు లేని ఇల్లు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ అన్నగా మీ అప్తుడుగా మీ మధ్యనే ఉంటూ మీకు సేవ చేసుకుంటానన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో పరిపాలించిన పాలకులు ఒక్కరు కూడా బీసీలు లేరని రాకరాక బీసీకి అవకాశం వస్తే ఈ అగ్రకులాలు ఏకమయి బీసీ బిడ్డనైన తనను ఓడించాలని చూస్తున్నారన్నారు. కోదాడను హైదారాబాద్‌ను తలపించేలా తీర్చిదిద్దుతానని హైటెక్ బస్తాండ్, క్రీడాప్రాంగణం ఏర్పాటు చేస్తానని హమీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నియోజకవర్గ వ్యాప్తంగా 900లమందికి గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్లను మంజూరు చేస్తానన్నారు. కోదాడ చెర్వుకట్టపై దేవాలయాన్ని నిర్మించి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తానన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ దే అధికారం

- ఈనెల 25న హుజూర్‌నగర్‌లో జేపీ నడ్డా రోడ్ షో
- బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి



23హెచ్ఎన్ఆర్7: మాట్లాడుతున్న బొబ్బ భాగ్యరెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్23, మనంన్యూస్:** భారత ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు తెలంగాణరాష్ట్రంలో బీజేపీ గెలిపిస్తాయని, సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చర మగీతం పాడాలని కర్నాటక ఎంఎల్సీ రవికుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన బీజేపీ నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ..... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆచరణ సాధ్యం కానీ హమీలతో ముందుకోస్తున్న ఆ పార్టీలను ఓడించాలన్నారు. రైతులను, దళితులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈనెల 25న జాతీయ బీజేపీ అధ్యక్షులు జేపీ. నడ్డా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న రోడ్ షోలో పాల్గొంటారని నియోజకర్గ వ్యాప్తంగా బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి విజయానికి పార్టీ కార్యకర్తలు సైనికులా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ ప్రభారి రమేష్, పార్లమెంట్ ఇంఛార్జ్ చాడ శ్రీనివాస్, బీజేపీ ముఖ్యనాయకులు పత్తిపాటి విజయ్, గుండెబోయిన వీరబాబు, ఇంటి రవి, కుందూరు కోటిరెడ్డి, వినోద్, సాయి, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల మందపై కుక్కల స్వైర విహారం.. మృత్యువాత పడ్డ 10 గొర్రెలు



**బీబీనగర్: నవంబర్23, (మనం న్యూస్) :** మండలంలోని రామునిగుండ్లతండా గ్రామంలోని బానోతు రాజుకు చెందిన గొర్ల దొడ్డిలో గురువారం తెల్లవారుజామున కుక్కలు దాడి చేసి 10 గొర్రెలను చంపేశాయి. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు గోపి నాయక్ లు బాదితున్ని పరామర్శించారు. వారు మాట్లాడుతూ చనిపోయిన గొర్రెల విలువ దాదాపు రూ.1.50లక్షల విలువ ఉంటుందని, ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని కోరారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- ఆశీర్వధించి అసెంబ్లీకి పంపండి
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి
- సీపీఎం పార్టీ ఇంటింటి ప్రచారం



**హుజూర్‌నగర్,నవంబర్23,మనంన్యూస్:** సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీపీఎం పార్టీ సత్తా చాటాలని, ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీపీఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తుందని అన్ని వర్గాల సమస్యలను భుజాన వేసుకుని పోరాటాలతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలు చేపట్టిన అభివృద్ధి పనులు నేటికిని చిరస్మరణీయమన్నారు. వారి స్ఫూర్తితో పనిచేస్తానని ఆశీర్వధించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఆయా వార్డులలో మహిళలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, కొప్పుల రజిత, వెలుగూరు జ్యోతి, మేకనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తురక వీరయ్య, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ, లక్ష్మమ్మ, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, చింతకాయల పర్వతాలు, సాంభయ్య, వీరస్వామి, అక్కమ్మ, నాగమణి, మట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.

- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి
- పలు గ్రామాలలో బిజెపి ప్రచారం జోరు
- రైతు బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి





**మునుగోడు నవంబర్ 23 (మనం న్యూస్):** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి గురువారం ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు డప్పు సప్పులతో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో వాడ వాడ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు బిజెపి మేనిఫెస్టో గురించి తెలిపారు కాంగ్రెసు బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని తుంగలో తొక్కారు. ఈ ప్రాంతం మల్లారెడ్డిగూడెం రైతుబిడ్డగా వస్తున్న బిజెపికి ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో. మండల నాయకులు సురిగీ నరసింహ గౌడ్, వేదాంతం గోపీనాథ్, గూడూరు వెంకట్ రెడ్డి, రావిగూడెం బీజేపీ గ్రామ అధ్యక్షుడు వరికుప్పల విజయ్, ఉప అధ్యక్షుడు గుర్రం సైదులు, సెక్రెటరీ ఓడిగ స్వామి, మాడుగుల చంటి, దోటి సాయికుమార్, బెరి లోకేష్, సీనియర్ నాయకులు గుర్రం లింగయ్య, జానీ, రాకేష్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## గత ఐదు సంవత్సరాలలో కోదాడ పట్టణం ఎంతో అభివృద్ధి చెందింది:బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ నవంబర్ 23(మనం న్యూస్):**కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పట్టణంలోని 21,22వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కోదాడ పట్టణ అభివృద్ధి కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే కోదాడ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు కోదాడ చెరువును మినీ ట్యాంకు బండగా చేయడం జరుగుతుందని ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు.కోదాడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు,బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ,వెంపటి మధుసూదన్,గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం,కోదాడ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం,ఓయు జెఏసి అధ్యక్షులు కందుల మధు,కట్టెబోయిన వీరస్వామి,రామినేని సత్యనారాయణ,కట్ట సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సైదా పురానికి రేవంత్ రెడ్డి రాక

**-ఆలేరు నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలిరండి**

**-సభను విజయవంతం చేయండి: బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట,నవంబర్ 23 (మనం న్యూస్)** ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురంలో గ్రామంలో జరిగే భారీ బహిరంగ సభకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మధ్యాహ్నం మూడు గంటలకు యాదగిరిగుట్ట చేరుకొని బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్. యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముకెర్ల మల్లేష్ యాదవ్ ఐఎన్టియుసి అధ్యక్షుడు సుడుగు జీవన్ రెడ్డి, సైదాపురం ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ప్రెసిడెంట్ బంధారపు బిక్షపతిగౌడ్, యాదగిరిగుట్ట బూత్ ఇంచార్జ్ దొమ్మాట శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**-బొత్య తండా నుంచి దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

**-బాలు నాయక్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్న బొత్య తండా వాసులు**



**చింతపల్లి నవంబర్ 23(మనం న్యూస్):** చింతపల్లి మండలం బొత్య తండా కి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తండా వాసులు బీఆర్ఎస్ పార్టీని వీడి వడ్త్యా దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్, బాలు నాయక్ బొత్య తండా వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ......బొత్య తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ సూచించారు .కాంగ్రెస్ పార్టీలో రామావత్ రాజు నాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొర్ర పవన్, రామావత్ జామ్లా నాయక్, రామావత్ రవి, రామావత్ రాములు, జరుపుల పత్య,రామావత్ రవి, రామావత్ బధ్య, రామావత్ లక్ష్మణ్, రామావత్ నరేష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్ర చందు నాయక్, వార్డు మెంబర్ రామావత్ మహేష్, కాంగ్రెస్ నాయకులు మధు,జరుపుల కుమార్,రవి, నరేష్ సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మీ వాడిగా ఉంటా, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి..!

**- సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**





**మిర్యాలగూడ నవంబర్ 23 (మనం న్యూస్):** నేను మీ వాడిని, మీకోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. 45 ఏళ్లుగా రాజకీయంలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నా, నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం దామరచర్ల మండలంలోని రామోజీ తండా, ధనియాల తండా, సత్ తండా, జైతి రాం తండా, గొట్టే తండా బొల్లిగుట్ట తండా, వాచ్య తండా, నరసాపురం, వాడపల్లి, టీవీ గూడెం, ఇర్కిగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉన్నానని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నానని, నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపితే నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఫారెస్ట్ భూముల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్ట్ బి కింద అటవీ భూములను సర్వే చేయించి పేద రైతులకు ఇప్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. జాలు కాలువలను మరమ్మతులు చేయించి పంట పొలాలకు నీరందే విధంగా చర్యలు తీసుకుంటాను అన్నారు. లిఫ్టుల ఏర్పాటు కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేసి మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తానని చెప్పారు. ఎన్నికల్లో డబ్బుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు కుట్రలు చేస్తున్నారని ఇప్పుడు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచాక పదింతలు సంపాదించుకుంటారని, ప్రజాధనాన్ని దోచుకుంటారని ఆరోపించారు. అలాంటి వారిని గెలిపిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని, అదే తనను గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల కోసం పనిచేసే తనను ఈసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు రమేష్, క్రాంతి కుమార్ సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్, పాపా నాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**చిట్యాల, నవంబర్ 23(మనం న్యూస్):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమం గురువారం రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర, కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభించడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి పిలుపుమేరకు ఇంటింటికీ తిరుగుతూ కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి పిలుపు మేరకు ఉరుమడ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఉరుమడ్ల గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ఆపదలో మేమున్నామంటూ వస్తున్న యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి భరోసానిస్తూ మరోక సారి కేసిఆర్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలని ప్రతి ఒక్క ఆడపడుచులు అన్నదమ్ములు కంకణ బద్ధులై ఉరుమడ్ల గ్రామంలో ప్రతి ఓటు కారు గుర్తుపైన వేసి అత్యధిక మెజార్టీని అందించాలని మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి గౌడ్, తెలంగాణ ఉద్యమ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని కారు గుర్తుపైన ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారని ఓటు ద్వారా తిట్టుకొట్టాలని పిలుపునిచ్చారు మన ఉరుమడ్ల గ్రామ ప్రజలు చైతన్య వంతులని ఉరుమడ్ల గ్రామంలో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇంటింటి ప్రచారంలో తెలియజేశారు. మన గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కి అత్యధిక మెజార్టీని అందించి మన గ్రామ పెద్దలకు కానుకగా అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జిల్లా నాయకులు జనపాల శ్రీను, రూపని యాదయ్య, రూపని బిక్షమయ్య, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్ గౌడ్, యువజన నాయకులు పాకాల దినేష్, మర్రి రాంబాబు, మర్రి అశోక్, ఉయ్యాల నరేష్, రూపని యాదయ్య, రుపని బిక్షమయ్య, యువజన నాయకులు పాకాల దినేష్, నడింపల్లి గోపాల్, మర్రి మహేష్, మర్రి అశోక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గుత్తా యువసేన సభ్యులు, గుత్తా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేముల వీరేశం ప్రచారం



**చిట్యాల, నవంబర్ 23(మనం న్యూస్ ):** చిట్యాల మండలం సుంకెనపల్లి, వెలిమినేడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొదట గ్రామ గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఆరు గ్యారెంటీ ల గురించి వివరించి, ప్రజలందరికీ తెలియజేయాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజులు**



చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నుండి సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు ఆధ్వర్యంలో వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరిన తాళ్ల వెల్లంల ముదిరాజ్ లు. వేముల వీరేశం గెలుపు కొరకు తాము కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,పోకల దేవదాస్, ఆదిమల్లయ్య, చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, పామునుగుల బుచ్చి రాములు, కోగూరి రాములు, కోగూరి వెంకటయ్య, యాట పిచ్చయ్య, నీలం వెంకులు, నీలం మారయ్య, నీలం లింగస్వామి, జిల్లపల్లి పరమేష్, యాట నిఖిల్, నీలం హుస్సేన్, నీలం శివ, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంభం రాములు గౌడ్ మృతి బాధాకరం



**చింతపల్లి నవంబర్ 23(మనం న్యూస్):** చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ మృతి బాధాకరమనీ నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం కుర్మేడు గ్రామంలో రాములు గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా...

**- స్థానికుడు కావాలా స్థానికేతరుడు కావాలో మీరే తేల్చాలి...**

**- కెసిఆర్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దింపాలి...**

**- వలిగొండలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**వలిగొండ, నవంబర్ 23 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే వలిగొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని అన్ని బూతులలో అనిల్ కుమార్ రెడ్డి కార్నర్ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుడైన నేను మీ బిడ్డగా అడుగుతున్న ఈ ఎన్నికల్లో తనను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నిక స్థానికుడు స్థానికేతరుని మధ్య జరుగుతుందని మీకు స్థానికుడు కావాలో స్థానికేతరుడు కావాలో మీరే నిర్ణయించాలని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ పతనం మొదలైందని ఇక ఆ ప్రభుత్వాన్ని ఎవరు కాపాడలేరని, కెసిఆర్ ను గద్దె దించేందుకు అన్ని వర్గాల ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువతి యువకులు సిద్ధమయ్యారని, ఇక ఆయనను ఇంటికి సాగనప్పుడు ఖాయమని అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలను తెలంగాణ ప్రజలు భరించే స్థితిలో లేరని ఇక మోసపూరిత మాటలు ఎన్ని చెప్పినా కేసిఆర్ ను నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. అదేవిధంగా పదేళ్లు భువనగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పైళ్ళ శేఖర్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి సొంత ప్రయోజనాలకి పరిమితమయ్యాడని ఇక అలాంటి వ్యక్తికి ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమస్యలను పదేళ్ల కాలంలో ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవని, ఇలాంటి అసమర్థత ఎమ్మెల్యేను ఎక్కడ చూడలేదని అనిల్ రెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆయన అన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500, కౌలు రైతులకు సంవత్సరానికి రూ. 15,000, ఆడబిడ్డల పెళ్ళికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం, వృద్ధులు వితంతులకు రూ. 4,000 పెన్షన్, రూ. 500 కి గ్యాస్ సిలిండర్, మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సభలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, బత్తిని సహదేవ్, పలుసం సతీష్, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, బాతరాజ్ బాల నరసింహ, బద్దం సంజీవరెడ్డి, అబ్దుల్ రవూఫ్, శనిగారపు పాండు, మల్లం శ్రీనివాస్ గౌడ్, రెడ్ల రేపాక ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, బెల్దే నాగేశ్వర్, బత్తిని నాగేష్ ప్రజలు పాల్గొన్నారు.


# బూడిద బిక్షమయ్య గౌడును విమర్శించడం ఐలయ్యకు తగునా

**- ఐలయ్యకు రాజకీయ బిక్ష పెట్టింది బూడిద భిక్షమయ్య గౌడ్**



**యాదగిరిగుట్ట నవంబర్ 23 (మనం న్యూస్)** కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు రాజకీయ బీక్ష పెట్టిన బూడిద బిక్షమయ్య గౌడ్‌ను విమర్శించడం ఆయన అహంకారానికి నిదర్శనమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మణ్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బీర్ల ఐలయ్యకు సర్పంచిగా, ఎంపీటీసీ గా గెలిపించుకొని తనతో పాటు తిప్పుకోవడం జరిగిందని. బిక్షమయ్య గౌడ్ తో ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకున్న ఐలయ్య నేడు బిక్షమయ్యగౌడ్ విమర్శించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. బీర్ల ఐలయ్య రియల్ ఎస్టేట్లో పేదల భూములను కబ్జాలు చేసి ఎకరాల ఎకరాల భూములను అమ్మి డబ్బులు సంపాదించాడని, ఎవరిపైన పడితే వారి పైన విమర్శలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. సైదాపురం మాసాయిపేట భూములు, గుట్టలను మొత్తం కొల్లగొట్టడం జరిగిందని ఇప్పుడు రేవంత్‌రెడ్డి బహిరంగ సభను ఆ భూములలోనే పెడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు పెడితే ఆయనకు కలిగే నష్టమేందో చెప్పాలని అన్నారు, ఆత్మీయ సమ్మేళనాలతో ఆయా సంఘాల సమస్యలను తెలుసుకుని వాటిని రాబోయే రోజులలో పరిష్కారం చేసేందుకే మాత్రమే పెట్టడం జరిగిందని అన్నారు. బీర్ల ఐలయ్య లాగా గొల్ల కురుమలను విమర్శించడం బీఆర్ఎస్ పార్టీకి రాదని అన్నారు. బూడిద బిక్షమయ్య గౌడ్ గౌడ సమ్మేళనం ఏర్పాటు చేస్తే తప్పేంటని అన్నారు. కులాల మధ్య చిచ్చు రేపే విధంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతున్నాడని, పద్ధతి మార్చుకోకపోతే 30 తారీఖున జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి మచ్చలేని ఎమ్మెల్యేగా అపర చాణిక్యుడు అయినా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పైన కూడా విమర్శలు చేస్తున్నాడని ప్రజలు బీర్ల ఐలయ్యను 30 తారీఖున ఇంటికి పంపిస్తారని అన్నారు. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బీర్ల ఐలయ్య ఎంపిపి కోమటిరెడ్డి బ్రదర్స్ తొత్తై మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ని ఒంటరిని చేసి పార్టీలో నుండి పంపించేటట్లు చేశాడని, బిక్షమయ్య గౌడ్ తో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న బీర్ల ఐలయ్య బిక్షమయ్యగౌడ్‌నే విమర్శి ంచడం తగదని అన్నారు. బూడిద బిక్షమయ్యగౌడ్ విమర్శిస్తే బీర్ల కే నష్టమని అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మచ్చలేని నాయకురాలని, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి 30 సంవత్స రాలుగా రాజకీయ జీవితంలో ఉని ఉండి మచ్చలేని రాజకీయ నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్ట వెంకటయ్య, పేర బోయిన సత్యనారాయణ పాపట్ల నరహరి ఎండి బాబా, దావూద్, గుండ్లపల్లి లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**నకిరేకల్, నవంబర్ 23,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 6,7 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీమ్‌ల గురించి వివరించి, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యం అవుతుంది కాబట్టి నవంబర్ 30 న జరగబోయే ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగా రెడ్డి, కొప్పు సత్తయ్య,లక్ష్మి నారాయణ, మధు, సైదులు, నాగరాజు, వెంకటాచారి, రామకృష్ణ, సందీప్, సంతోష్,శేఖర్, యుగేందర్,రాజు, యల్లయ్య, కృష్ణయ్య, ప్రవీణ్, ఏలేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లా పాలిటెక్నిక్ క్రీడలు



**నాగార్జునసాగర్ నవంబర్ 23 మనం న్యూస్:** నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్ జిల్లా పాలిటెక్నిక్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పూర్వ నల్గొండ జిల్లా పరిధిలోని 9 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన బాలురు మరియు బాలికలు వివిధ రకాల క్రీడలలో పోటీ పడతారు. ఈ క్రీడలకు టీఎస్ జెన్కో డైరెక్టర్ (సివిల్) ఎ. అజయ్ ముఖ్య అతిథిగా, టీఎస్ జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ గౌరవ అతిథిగా, మరియు టీ ఎస్ జెన్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ బాడే రఘురాం విశిష్ట అతిథిగా క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ముఖ్య అతిధి అజయ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక వ్యాయామం తో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ఐలయ్య కన్వీనర్‌గా, కె. ఆంజనేయులు సీనియర్ లెక్చరర్ కో కన్వనర్ గా, కళాశాల విభాగాదిపతులు బి.ప్రతాప్ కుమార్ మరియు మోకెన శంకర్ నిర్వాహకులుగా బాధ్యతలు నిర్వహించారు. కళాశాల పీడీ జి.వి. కృష్ణారావు, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాల ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు

**- నల్గొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**- మాల ఐక్యవేదిక నాయకుల పిలుపు**

నల్లగొండ - నవంబర్ 23 (మనం న్యూస్)

నల్గొండ జిల్లాలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నట్లు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేకల భద్రాద్రి, మాల మహానాడు మాజీ అధ్యక్షుడు కంచి మధు, తల్లమళ్ళ యాదగిరి, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, చింతపల్లి లింగమయ్య, యనమల్ల అనిల్ కుమార్,సంద బాలస్వామి తెలిపారు. గురువారం నల్గొండ లోని జడ్పీ గెస్ట్ హౌస్ లో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్నమల అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాల మహానాడు, మాల సంక్షేమ సంఘం, జై భీమ్ సేన, తెలంగాణ మాల మహానాడు అనుబంధ సంఘాలు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మాల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. గత 25 ఏళ్లుగా నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి మాలల ఉన్నతికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతగానో కృషి చేశారని, ఆయన నాయకత్వంలో మాలలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. మాల జాతి ముద్దుబిడ్డ అయినా మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ అధినాయకత్వం జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించిన ఘనత కూడా వారికి దక్కిందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి ఒక్కరు గమనించి న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మాయ మాటలు చెబుతూ, ఉచిత హామీలు ఇస్తూ ముందుకు వస్తున్న పార్టీలను మాల నాయకులంతా గమనించి జాతిని చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాల సంఘాల ఐక్యవేదిక నాయకులు

రేఖాల సైదులు,భూతం అర్జున్, మాజీ కౌన్సిలర్ అవుటర్ రవీందర్, బూరుగు వెంకటయ్య, వెన్నమల ప్రభాకర్, వెన్నమల అనిల్ కుమార్, బొప్పని నాగేష్, రిటైర్డ్ ఎస్సైలు డేవిడ్, కురిమిళ్ళ జాన్, గండమల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి హుండీ ఆదాయం రూ. 1,32,769



**భువనగిరి, నవంబర్ 23 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామ పరిధిలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం రెండు నెలల హుండి ఆదాయాన్ని గురువారం లెక్కించడం జరిగింది. హుండీలో నోట్ల రూపకంగా రూ.1,27,900, కాయిన్స్ రూపకంగా రూ. 4,869, మొత్తం రూ.1,32,769 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యనిర్వాహణ అధికారి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ వీరయ్య, జూనియర్ అసిస్టెంట్ గోవిందు, అటెండర్ నిత్యానందం, భక్తులు భాస్కర్, రాణి, ఎల్లమ్మ, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్క పై భౌతిక దాడిహేయమైన చర్య

### -దుండగులపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి



**హాలియా, నవంబర్ 23 (మనం న్యూస్):** కెవిపిఎస్ కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతీ శిరీష (బర్రెలక్క)పై జరిగిన దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా KVPS జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీనులి హాలియాలో గురువారం ప్రకటన విడుదల చేశారు.అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో వయోజనురాలైన నిరుద్యోగ దళిత యువతీ స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అభ్యర్థి కుటుంబ సభ్యులపై భౌతిక దాడుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసి దళిత యువతని పోటీలో లేకుండా చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు నిరుద్యోగ యువతీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ ను చూసి భౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది. పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోనీ, వారి కుటుంబానికి రక్షణ కల్పిం చాలని. ప్రజలు ప్రజా స్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కేవీపీఎస్ కోరింది.కొండేటి శ్రీను KVPS జిల్లా అధ్యక్షులు 9866760032.

## వద్దిరెడ్డి నారాయణ రెడ్డి గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు



**హాలియా, నవంబర్ 23 (మనం న్యూస్):** హాలియ మున్సిపాలిటీ రెండవ వార్డు నందు హాలియ పట్టణ వాస్తవ్యులు వెలుగు దినపత్రిక విలేకరి వద్దిరెడ్డి వెంకటరెడ్డి తండ్రి గారైన కీర్తిశేషులు ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన వద్దిరెడ్డి నారాయణరెడ్డి గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న..... బిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు.బి నారాయణ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సాను భూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, గేమ్యానాయక్ తండ సర్పంచ్ నరేష్ నాయక్, మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల క్రృష్ణారెడ్డి,కత్తి లింగారెడ్డి, కాకునూరి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి,వివియస్ ప్రసాద్, కోమటి మధు, కున్ రెడ్డి కృష్ణారెడ్డి, కాకునూరి లక్ష్మారెడ్డి,గడ్డం మధు, జినకల మణికంఠ,అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

# పిల్లిగుట భూముల్లో జరిగిన అక్రమాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం

### విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ- నవంబర్ 23 (మనం న్యూస్):** పిల్లిగుట్ట భూముల్లో జరిగిన అక్రమాలపై కచ్చితంగా చర్యలు ఉంటాయని కంచర్ల హెచ్చరించారు. అసైన్డ్ భూములకు అక్రమంగా దొంగ పట్టాలు సృష్టించి భూములను కాజేసిన దొంగలను ప్రజల ముందు ఉంచుతామని అలాగే నీతి నిజాయితీతో ముందుకు పోతున్న.. నా ప్రగతి నివేదికను మీ ముందు ఉంచుతామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.వీటి కాలనీలోని మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆస్ట్రేలియా ఎన్ఆర్ఐ శాఖ వారు బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంచర్ల పై విధంగా స్పందించారు.. ఎక్కడో ఇతర దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐ లకు తెలంగాణ అభివృద్ధి కనిపిస్తోంది.. అందుకే చెప్పాలి



టిఆర్ఎస్కు మద్దతు ప్రకటించి, గులాబీ గెలుపు కోసం మద్దతుగా ప్రచారం చేస్తామనడం హర్షనీయం అన్నారు.27 రాష్ట్రాలకు మన రాష్ట్రమే అన్నపూర్ణ గా మారిందంటే.. మన రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో మనకు తెలుస్తోంది అన్నారు.దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన తెలంగాణలో జరిగిందంటే కెసిఆర్ కృషి ఎంతో ఉంది అర్థం అవుతుందన్నారు.గతంలో ఐటీ మంత్రిగా ఉండి కూడా .. ఐటీ హబ్ తేకుండా ప్రజలను మభ్యపెట్టారు.. కానీ నేను ఒకసారిగా గెలిచే నల్గొండ ఐటీ హబ్ ను తెచ్చి భవిత భవిష్యత్తు కు పునాది వేశామన్నారు.నా విజయానికి నిన్నటి కాంగ్రెస్ సభే నిదర్శనమనీ.. సభకు కావాల్సిన అన్ని వసతులు మావే అయినా.. సభను సక్సెస్ చేసుకోలేకపోయారని ఎద్దేవా చేశారు.డబ్బు సంచులతో నాయకులను కొన్నా కూడా ప్రజలపై నాపై ఉన్న నమ్మకాన్ని కొనలేదన డానికి నిన్నటి సభే నిదర్శనం కాదా అని కంచర్ల అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షులు కాసర్ల నాగేందర్ మరియు కన్వీనర్ సాయిరాం.. యూత్ వింగ్ అధ్యక్షుడు వినయ్ సన్నీ గౌడ్ లు మాట్లాడుతూ.. నల్గొండ అభివృద్ధి చూస్తుంటే ఇది నల్గొండనా లేక మెల్బోర్నా అని అనిపిస్తుందని అని కొనియాడారు. భూపాల్ రెడ్డి గారిలా నిబద్ధతతో పని చేసే నాయకులు లేరూ.. రారూ అని , నల్గొండను చీకటి మయం చేసుకోవద్దని... భూపాలన్నను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు భరత సింహారెడ్డి, శ్రీవేకర్, సునీల్ , క్రాంతి, వినోద్, అఖిల్, వీరేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

### -ఎమ్మెల్యే కంచర్ల సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్న ఆదిమల్ల శంకర్

### -కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి కుల అహంకారమే దళితులను పార్టీకి దూరం చేస్తుంది

### -కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓడిపోవడం ఖాయం

### -50 వేల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డి విజయానికి దళితులు కష్టపడి పని చేస్తాం

**నల్గొండ -నవంబర్ 23ట మన0 న్యూస్:** గురువారం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి




నల్గొండ స్థానిక శాసనసభ్యులు బి ఆర్ ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. వారి వెంట మాదిగ యూత్ చేసి నాయకులు దున్న ఏడుకొండలు కాంగ్రెస్ నాయకులు ఆదిమల్ల నాగార్జున, వెంకన్న, ఆడేపు నాగార్జున, సురేష్ రమేషు రాంబాబు తదితరులు ఉన్నారు. శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో దళితులకు అడుగడుగునా అవమానాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీకి దళితుల ఓటు బ్యాంకును దూరం చేసేందుకు నల్గొండ జిల్లా రెడ్డి నాయకులకుల అహంకార రాజకీయాలు నిదర్శనమని అన్నారు. ఎన్నికలు ప్రారంభమైన అప్పటినుండి ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో ఎస్సీ సెల్ నాయకులను మాదిగ యూత్ జేఏసీ నాయకులను, మాజీ ప్రజాప్రతినిధులను పిలిచి మాట్లాడిన పాపన పోలేదని మండిపడ్డారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పోయిన ఎన్నికలలో తన విజయానికి ఎంతో కృషి చేశామని సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టుకుని ప్రచారం నిర్వహించామని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేవలం పదవి కోసమే నల్గొండ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉండడని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కంచల భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన ఐదు సంవత్సరాలలోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని అన్నారు గత 20 సంవత్సరా లుగా నల్గొండ నియోజకవర్గ వెనుకబడిందని కంచర్ల భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే కావడంతోనే నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికల్లో కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుందని 50 వేల మెజార్టీతో కంచర్ల భూపాల్ రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండంపల్లి సత్తయ్య ,బిఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షులు కంకణాల వెంకటరెడ్డి. ఉన్నారు

# సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారులు ఆలోచించాలి..!

### - స్థిరమైన పాలనతో వేగవంతమైన అభివృద్ధి..!

### - బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

90,91,92

**మిర్యాలగూడ నవంబర్ 23 (మనం న్యూస్):** స్వరాష్ట్రాన్ని సాధించి, అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ పాలనలో గడచిన పదేళ్లుగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేసిందని మరోసారి ప్రభుత్వం ఏర్పాటయ్యేలా లబ్ధిదారులు, ఇతర అన్ని వర్గాల ప్రజలు ఓట్లను వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ, ఏడుకోట్ల తండా, భాగ్యనగర్ కాలనీ, రామచంద్ర గూడెం ఏరియాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు భీమా ఇతర స్కీంలను ఇప్పటికే అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో మేనిఫెస్టో లో పొందుపరిచిన సౌభాగ్య లక్ష్మీ, అన్నపూర్ణ స్కీం వంటి పథకాలను ప్రజలకు అందించనున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. స్థిరమైన ప్రభుత్వాన్ని, పాలకులను ఎన్నిక చేస్తే రాష్ట్రంతో పాటు



నియోజకవర్గ అభివృద్ధిలో మరింత వేగం పెరుగుతుందన్నారు. పథకాల కొనసాగింపుకు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, స్వర్ణ లత వజ్రం, మాజీ కౌన్సిలర్ మాజీద్, నాయకులు చాంద్ పాషా, కూనల గోపాల కృష్ణ, ఎండి హబీబ్, ఫహీముద్దీన్, మౌజం అలీ, ఖలీల్,మస్తాన్, నాగభూషణం, జానీ తదితరులున్నారు.



## నేడే నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ

**నకిరేకల్, నవంబర్ 23,(మనం న్యూస్):** నేడు ఉదయం 11.00 గంటలకు నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనియర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విచ్చేస్తున్నారని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తెలిపారు.కావున నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# నాంపల్లి మండలంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం...

**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం పసునూరు గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గతో పాటు ప్రచారంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, పిసిసి జనరల్ సెక్రటరీ ఉన్న కైలాష్ నేత,, నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి,, వైస్ ఎంపీపీ పానగంటి రజని వెంకన్న గౌడ్,,కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,, రాజవర్ధన్ రెడ్డి,,ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య కత్తి రవీందర్ రెడ్డి, గజ్జల శివా రెడ్డి, శీలం జగన్ మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి...నాంపల్లి మండల సిపిఐ కాంగ్రెస్ ముఖ్య నాయకులు.. పున్న కైలాష్ నేత కామెంట్స్... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎవరి త్యాగాల వల్ల వచ్చిందో ఏ కుటుంబానికి ప్రయోజనమైందో ఆలోచన చేయాలి...యూపీఏ ప్రభుత్వ అధికారం లో ఉన్నప్పుడు సోనియా గాంధీ గారు... రాజగోపాల్ అన్న లాంటి నాయకులు పార్లమెంటులో కొట్లాడితే.. సబ్బండ వర్గాలు రోడ్లమీదకు వచ్చి పోరాటం చేస్తే... 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకుంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయింది. రాష్ట్రం మన పిల్లల ఉద్యోగాల కోసం వచ్చిందా మన పొలాలలో నీళ్ల కోసం వచ్చిందా మీరు ఆలోచించాలి... మీ జీవితాలలో మార్పు రావాలని మీ కుటుంబాలలో వెలుగు రావాలని ఆనాడు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది... కానీ 10 సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయలు దోచుకుని కేసీఆర్ కుటుంబం బాగుపడింది...



ఒక్కో బతుకమ్మ చీర మీద 400 రూపాయలు తమ బొక్కసం లో వేసుకుంది ఈ సారి మీరు మోసపోతే గోసపడతారు... ఇటువంటి రాక్షస పాలన కుటుంబ పాలన నియంత పాలనను బొంద పెట్టాలి... సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కామెంట్స్... నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ఆత్మగౌరవం కోసం కొట్లాడి పోరాడి సాధించుకున్నది తెలంగాణ రాష్ట్రం... 1200 మంది విద్యార్థుల బలిధానం తో సబ్బండ వర్గాల పోరాటంతో... ఆనాడు పార్లమెంట్లో రాజగోపాల్ రెడ్డి లాంటి నాయకులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాలు కావస్తుంది.... బంగారం లాంటి భూములు ఉన్నా సాగునీరు లేక ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు... శివన్న గూడెం ప్రాజెక్టు శంకుస్థాపన చేసి రెండున్నర సంవత్సరాలలో నీళ్లు ఇస్తా అన్నాడు కెసిఆర్.. ఏళ్లు గడుస్తున్నా శివన్న గూడెం ప్రాజెక్టు పూర్తికాలేదు కానీ కాలేశ్వరం ప్రాజెక్టు మాత్రం పూర్తిచేసుకుని తన ఫామ్ హౌస్ దగ్గరికి నీళ్లు తీసుకొచ్చుకున్నాడు... అత్యధిక సంఖ్యలో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించిన చరిత్ర కేసీఆర్ ది 2018లో గెలిచిన రాజగోపాల్ రెడ్డి మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంత సమస్యల పైన అసెంబ్లీలో గలమెత్తాడు... నైజాం తరహాలో రాచరిక పాలన సాగిస్తున్నాడు కేసీఆర్.. కెసిఆర్ నియంతృత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి... రాజ్ గోపాల్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్ ఏ పసునూరు.... పదేళ్లపాటు కేసీఆర్ కి అవకాశం ఇచ్చారు తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి... గతంలో బిజెపికి వెళ్లిన ఇప్పుడు కాంగ్రెస్ లోకి వచ్చిన కేసీఆర్ నియంత పాలనను రూపుమాపడమే దళిత బంధు బీసీ బందు గిరిజన బంధు అంటూ మాయ మాటలు చెబుతాడు రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు.. పరిపాలించమని కేసీఆర్ కు అధికారం ఇచ్చిన ప్రజలు.. కెసిఆర్ సరిగా పనిచేయకపోతే ప్రశ్నించమని కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలను గెలిపించి అసెంబ్లీకి పంపించారు... కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను 12 మందిని కొనుక్కుపోయి ప్రశ్నించే గొంతు,, ప్రతిపక్షం లేకుండా చేశాడు.. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి టిఆర్ఎస్లోకి వెళ్లి మంత్రయింది ఇది కరెక్టేనా... పార్టీకి పదవికి రాజీనామా చేసి ఫామ్ హౌజులో పడుకున్న కేసీఆర్ని మీ కాళ్ళ దగ్గరికి తీసుకొచ్చా... నేను చేసిన పోరాటం నా పదవి త్యాగం నా మునుగోడు ప్రజల కోసమే... కష్టపడి సంపాదించిన సొమ్ముతో కుటుంబాలను కాపాడిన చేతులు ఇవి..

## కాంగ్రెస్ పార్టీ విజయ భేరీ సభను విజయవంతం చేయండి



**యాదగిరిగుట్ట, నవంబర్ 23 (మనం న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లోని సైదాపురం గ్రామంలో శుక్రవారం రోజు సాయంత్రం 4గంటలకు జరగబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి పిలుపునిచ్చారు..ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు రేవంత్ రెడ్డి వివరిస్తారని, రాష్ట్రంలోనూ ఆలేరు నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోవాలని చేతి గుర్తుకు ఓటు వేయించే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త పైన ఉన్నదని వారందరికీ దిశా దశా నిర్దేశం ఇవ్వడానికి రేవంత్ రెడ్డి వస్తున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని మండల గ్రామ ల ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దాం..!



**మిర్యాలగూడ నవంబర్ 23 (మనం న్యూస్):**అన్ని వర్గాలకు న్యాయం దక్కే విధంగా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ ఉపాధి, ఉద్యోగ రంగాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో, నియోజకవర్గ ంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేద్దామని కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని గద్ధగూటి తండా, అన్నారం, వెంకటాద్రిపాలెం, దుర్గా నగర్, జంకు తండా, శ్రీనివాస్ నగర్, సామెగాని తండా, తుంగపాడ్, రామన్నపేట, భువనగిరి, లావుడి తండ, తులసి తండా, దుబ్బ తండా, చిల్లాపురం, కోక్యా తండా, గోపసము ద్రం తండా, రాఘవ పురం, వాటర్ ట్యాంక్ తండా, కుర్య తండా కుంటకింద తండా, ఐలాపురం, గూడూరు, ఇతర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో పాటు బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ నుంచి శ్రీ శ్రీనివాస కల్యాణ శుభమస్తు స్కీం పేరిట బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలను అందజేస్తామన్నారు. ఫ్రీ హెల్త్ క్యాంప్ లను నిర్వహించి మెడిసిన్ ఇస్తామన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, తదితరులున్నారు.

## డోర్ టు డోర్ ప్రచారంలో కూసుకుంట్లా అరుణ



**మునుగోడు నవంబర్ 23 (మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోనీ లక్ష్మీదేవీగూడెం, కమ్మగూడెం, వార్డులలో కూసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్లా అరుణ గురువారం రోజున వాడవాడ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి తెలిపారు. అన్ని రంగాల వారికి బీ ఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, ఎంపీటీసీ ఈదా నిర్మలశరత్ బాబు, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పోలే రాజు, రాసమల్ల కృష్ణయ్య, ఈదా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రావు చేసిన అభివృద్ధి,సంక్షేమం చూసి మీ ఓటు వేసి మళ్ళీ ఆశీర్వదించాలి



**మాడుగులపల్లి నవంబర్ 23 ( మనం న్యూస్):** భాస్కర్‌రావు చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి మీ ఓటు వేసి మళ్ళీ ఆశీర్వదించాలని మండల ప్రజలను కోరిన జిల్లా నాయకులు పోకల రాజు. మాడుగులపల్లి మండలంలోని గుర్రప్పగూడెం, భీమనపల్లి ,కల్వలపాలెం గ్రామాలలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్‌యస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ జిల్లా నాయకులు పోకల రాజు మాట్లాడుతూ మండలంలో 13 గ్రామాల్లో సుమారు 167 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులుచేపట్టడం జరిగింది. వివిధ సంక్షేమ పథకాల ద్వారా 227 కోట్ల రూపాయలు లబ్ది చేకూరింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చొక్కారావు ,గ్రామాల సర్పంచ్లు కర్ర వనమ్మ ఇంద్రారెడ్డి,లింగమ్మ నాగయ్య,గడ్డమిడి సైదులు,గ్రామ శాఖ ల అధ్యక్షులు కేసాని పూర్ణయ్య,నంద్యాల జానయ్య,దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి,దాసరి నాగరాజు, నాంపల్లి జగన్, నాంపల్లి గిరి, పల్నాటి దామోదర్ రెడ్డి,పందిరి. దాస్, నంద్యాల సతీష్, ఆశీర్వదం పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి భవిష్యత్తు తరాలను కాపాడండి



**మనం న్యూస్ నాంపల్లి:**మంగళవారం నాడు నాంపల్లి మండలంలోని తెలంగాణ ఉద్యమ నాయకుడు, విద్యార్థులు రాజకీయ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్ లిపెద్దాపురం,నర్సింలగూడం,రాందాస్ తండా, జాన్ తండా, తిరుమలగిరి, పస్నూర్, చిట్టంపహడ్,లింగోటం, మేళ్ళావాయి, మహదాపూరం పలు గ్రామాల్లో ప్రజలతో కలిసి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూలి... ఉచిత విద్య వైద్యం ఉపాధి కై కృషి చేస్తామన్నారు. ప్రతి మండలంలో ఉచిత కోచింగ్ సెంటర్లు, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తానని వారు అన్నారు .నాంపల్లి నుంచి కోండ మల్లేపల్లి ప్రదాన రహదారి విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయటం జరుగుతుందన్నారు.మునుగోడు నియోజకవర్గం ప్రజలు నాలాంటి ఉద్యమ నేపథ్యం ఉన్న యువకుడికి ఆశీర్వదించి, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయటం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో డాక్టర్ రమేష్



**యాదగిరిగుట్ట, నవంబర్ 23 (మనం న్యూస్)** కర్ణాటక నుండి ఆలేర్ నియోజకవర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం కర్ణాటక ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ తమిళనాడు ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్ గడపగడప ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ బీర్ల ఐలయ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్ణాటక స్టేట్ జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రెటరీ రాధా ఉమేష్, సెక్రెటరీ పవిత్ర, గ సెక్రెటరీ నాగమణి అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్ ఆలేరు నియోజకవర్గ చైర్మన్ ఎస్‌డి మహమ్మద్ యాదగిరిగుట్టటౌన్ ప్రెసిడెంట్ బందరపు బిక్షపతి మహమ్మద్ సలాం సయ్యద్ సలీం నువ్వుల రమేష్ చింతకింది రాజు అప్సర్ మల్లేష్ కాటబత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**హాలియా నవంబర్ 23 (మనం న్యూస్):** హాలియా మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి షకిల్ బాబా బిఆర్ఎస్ పార్టీకి పదవికి రాజీనామా చేసి ఈరోజు గౌరవనీయులు శ్రీ కుందూరు జానారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజాహర్ మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోపిశెట్టి సైదులు, షేక్ అన్వరుద్దీన్, దుబ్బా అనిల్, ఎడ్ల సోమయ్య పాల్గొన్నారు.

## దళిత బహుజనుల అభ్యున్నతి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం..

**– కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**



**మునుగోడు నవంబర్ 23(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో గురువారం రోజున బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్ గౌడ్, పెండే ధనుంజయనేత ఈ సమావేశంలో మాట్లాడుతూ దళిత బహుజనుల అభ్యున్నతి కెసిఆర్ తోనే సాధ్యమని అన్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో దళిత బహుజనుల కుటుంబాలను కలిసి మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దళిత బంధు,బిసి బంధు, కళ్యాణ లక్ష్మి, చేనేత బంధు , చేనేత మిత్ర తో పాటు పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దళిత బహుజనులకు సామాజిక న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నుంచి బిఆర్ఎస్ లో చేరిన పి.హరీష్, పి. సురేష్, ఈరపూరి జనార్ధన్, తీగల రమేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం గెలుపు కోరుతూ పాదయాత్ర నిర్వహించిన ఎలిమినేటి నారాయణరెడ్డి



**వలిగొండ, నవంబర్ 23 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఎలిమినేటి నారాయణరెడ్డి గురువారం కార్యకర్తలతో కలిసి పైల్వాన్ పురం నుండి వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తామందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. అదేవిధంగా నాతల్లగూడెం గ్రామ సర్పంచ్ ఉలిపే మల్లేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పలుసం బాలరాజ్, నాయకులు కావిడే సుధాకర్, పరంధాములు, సంజీవ, పాండు, కిష్టయ్య, లింగస్వామి, సాయి, ఈశ్వర్, ముత్యాలు, బుచ్చయ్య, కాశయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు...

**– ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి...**

**–బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి...**

**–మరోసారి ఆశీర్వదించి గెలిపించండి...**

**–ఎన్నికల ప్రచార సభలలో పైళ్ళ శేఖర్ రెడ్డి**



**వలిగొండ, నవంబర్ 23 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగ వలిగొండ మండలంలోని జంగారెడ్డి పల్లి, ఎం తుర్కపల్లి, మొగిలి పాక, వెల్వర్తి, కేర్చిపల్లి, పులిగిల్ల, గోలిగూడెం, సుంకిశాల, మల్లేపల్లి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఏ ఒక్కరోజు కూడా మాట్లాడని నాయకులు మీ ముందుకు వస్తున్నారని అలాంటి వారి మోసపూరిత మాటలను నమ్మవద్దని శేఖర్ రెడ్డి అన్నారు. అంతేగాక రాష్ట్రం అభివృద్ధి జరిగిందంటే కేవలం బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలోనేనని అభివృద్ధి నిరోధకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ పథకాలు బి ఆర్ ఎస్ ను గెలిపిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ రాష్ట్రంలో వచ్చేది తమ ప్రభుత్వమేనని ప్రతిపక్ష నాయకులు ఎన్ని పన్నాగాలు పన్నిన వారికి ఓటమి తప్పదని శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన తనకు మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. దేశంలో ఎక్కడ లేనటువంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ఆయన అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో మళ్లీ గులాబి జెండా ఎగరడం ఖాయమని శేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుల్లా శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజ్, నాయకులు దేగల పాండరి, చెరుకు శివయ్య గౌడ్, మాదా శంకర్ గౌడ్ ప్రజలు పాల్గొన్నారు.

# కేసిఆర్‌ను ఇంటికి సాగనంపడానికి ప్రజలు నిర్ణయించుకున్నారు...

**– జోరు వాన సైతం లెక్కచేయకుండా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం...**



**భువనగిరి, నవంబర్ 23 (మనం న్యూస్):** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు జోరు వానలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గత తొమ్మిది సంవత్సరాల నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాను అధికారంలో లేకపోయినా సరే తన సొంత డబ్బులతో పేద ప్రజలకు కష్టం వచ్చిందంటే నేనున్నానంటూ భరోసా కల్పించిన వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి అని, పేద ప్రజలు ఎవరైనా ప్రమాదంలలో గాయ పడ్డ ఎంతోమందికి సహాయం చేయడం జరిగింది. కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గాయపాక స్వామి, కారకాల పోచ య్య, బర్రె యాదగిరి, భూషపాక యాదగిరి, తోట మహేందర్, కరకాల రమేష్, నువ్వుల రాజు, పోకల నాగరాజు, గోపే బాబు, బర్రె నరేందర్, రాము, మోహన్, మహేష్, సాయి, మల్లేష్, ప్రభాకర్, ఈశ్వర్, ఓంకార్, కిరణ్, తరుణ్, బండారు శివ, తోట వేణు, మనోజ్ కుమార్, మల్లయ్య, సుధాకర్, జమ్ములు భూపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బుషీపాక వెంకటయ్య అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**–దీవెన ఫౌండేషన్ చైర్మన్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బుషీపాక వెంకటయ్య గెలిపిస్తే ప్రతి ఒక్కరికి అండగా ఉంటా**

**మునుగోడు నవంబర్ 23(మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషీపాక వెంకటయ్య గురువారం రోజున వాడ వాడ తిరుగుతూ పాంప్లెట్లతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అభివృద్ధికి కృషి చేస్తానని దీవెన ఫౌండేషన్ ద్వారా కష్టాల్లో ఉన్నవారికి మరింత సహాయం అందిస్తానని అని అన్నారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో లాప్ టాప్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. గాలంకి లింగస్వామి, పెరమండ్ల రాంబాబు, బుష్పాక ప్రవీణ్ పాల్గొన్నారు.



# అప్రమత్తంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

### సూర్యాపేట, కోదాడలో కమిషనింగ్ ప్రక్రియను పరిశీలన

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యస్. వెంకట్రావ్



**సూర్యాపేట, నవంబర్23(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎం యంత్రాలు కమిషన్ ప్రక్రియ అధికారులు అప్రమ్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ఏఎంసీ మార్కెట్ యార్డ్, కోదాడలోని ఏయమ్‌సి యార్డ్‌లలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల కమిషన్‌నింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరధిలో 20మంది అభ్యర్థులు కోదాడలో 34 మంది ఎమ్మెల్యేగా పోటి చేస్తున్నారని అదనపు బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 296 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి 25శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు విని ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో రిజర్వ్‌తో కలిపి 676 బ్యాలెట్ యూనిట్లు, 338 కంట్రోల్ యూనిట్లు, 379 వివిప్యాట్‌లు, కోదాడలో రిజర్వ్‌తో కలిపి 1110బ్యాలెట్ యూనిట్లు 370కంట్రోల్ యూనిట్లు 414 వివిప్యాట్‌లు కమిషనింగ్ చేయడం జరుపుతున్నారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవీఎం వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని యంత్రాలను కమిషన్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగులతో కలెక్టర్ ముచ్చటించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది వారు వినియోగించుకుంటున్న పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఆర్వో సూర్యానారాయణను అడిగి తెలసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఓలు విరబ్రహ్మచారి, సూర్యానారాయణ, ఎర్‌ఓ శ్యాముసుందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పజ్జూరి సైదులును పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**త్రిపురారం నవంబర్ 23మనం న్యూస్:** గ్రామ వాస్తవ్యులు పజ్జూరి సైదులు 10 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరగడం జరిగింది ఈరోజు త్రిపురారం మండల నాయకులతో కలిసి లిత్రిపురారం మండల ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డిలి పజ్జూరి సైదులు నివాసానికి వెళ్లి అయనను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి జానయ్య, Ex ఎంపీటీసీ కూతటి సాంబయ్య, త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను,7 వ వార్డ్ మెంబర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగిర్,అభిమల్ల వెంకటేశ్వర్లు (పండు),సురేష్ ,నరేష్, పడిశల రవి,అజయ్,ఇబ్బు,సైదులు తదితులు పాల్గొన్నారు.

## తాళ్ళవీరప్పగూడెంలో గడప గడపకు ప్రచారం



**దామరచర్ల నవంబర్ 23(మనం న్యూస్ ):** దామరచర్ల మండలంలోని తాళ్ళవీరప్ప గూడెంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్.సైదులు, నర్సయ్య, గోపయ్య,కోటయ్య, నాగయ్య, శ్రీనివాస్, బాబు, వెంకన్న, చంద్రశేఖర్, కృష్ణ, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీకీ బిగ్ షాక్...

### - కుంభం సమక్షంలో 100 మంది కాంగ్రెస్‌లో చేరిక...



**వలిగొండ, నవంబర్ 23 (మనం న్యూస్):** ఇటీవల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మే లింగస్వామి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు 100 మంది గురువారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ఎమ్మే లక్ష్మయ్య, ఎమ్మే చిన్న లింగస్వామి, నాగరాజు, జావిద్, గౌతమ్, భాను, రామకృష్ణ, ఉపేందర్, మహేష్, హరి, దుర్గా, వంశీ, లోకేష్, వివేక్, అయాన్, దినేష్ లతో పాటు సుమారు 100 మంది కుంభం సమక్షంలో పార్టీలో చేరారు.

# నోముల భగత్‌కు ఘన స్వాగతం



**త్రిపురారం నవంబర్ 23మనం న్యూస్:** త్రిపురారం మండలం లిచెన్నాయిపాలెం, సత్యం పహడ్‌తండ, వస్రంతండా, నడిమి తండా, మాటూరు బడాయి గడ్డ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ & నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ,నోముల భగత్ మాట్లాడుతూ ప్రత్యేక తండలను గ్రామపంచాయతీగా చేసి వేలాది మంది గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించిన అధికారం అందించిన BRS ప్రభుత్వం కెసిఆర్ ది. కెసిఆర్ గారు మరోసారి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గా లు మరింత అభివృద్ధి చెందుతారని విశ్వాసం ప్రజల్లో కనిపి స్తున్నాయి అని అన్నారు. ఆసరా పెన్షన్ 2016 నుండి 5016 పెంపు అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం 3016 చేసి ఐదు సంవత్సరాలలో 5016 చేస్తామన్నారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్‌లి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే గిరిజనుల రిజర్వేషన్ ఆరు శాతం నుంచి 10% పెరిగిందని అన్నారు.. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల కాలంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ ఉంచారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన కుటుంబ సభ్యులకు 3016/ అందిస్తున్నన్ని అన్నారు. మరోసారి నాగార్జునసాగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తుందని రేపు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నోముల భగత్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సీరియల్ నెంబర్ 3 కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కానుకగా అందించాలని గిరిజన బిడ్డలను కోరారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, PACS చైర్మన్, డీసీసీబీ, డిసిఎంఎస్ జిల్లా డైరెక్టర్ జయరాం నాయక్,ఎంపీటీసీ రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, జిల్లా సీనియర్ నాయకులు కలకొ ండ వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా సమితి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, పెద్ద దేవులపల్లి పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, సుశీల్ నాయక్, బాల్తి శ్రీనివాస్, జొన్నలగడ్డ రమేష్ రెడ్డి, సేవా నాయక్, మండల రైతు బంధు సమితి సభ్యులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సీతారాం నాయక్ కొనకంచి చంద్రమోహన్, కొనకంచి సత్యనారాయణ, నూనె చెన్నాలు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు, మండ ల ఎస్టీసెల అధ్యక్షులు చందు నాయక్, బాలు నాయక్, ఉపసర్పంచ్ రంజిత్ నాయక్, రాము నాయక్, పాల్గొన్నారు.